రైతులకు రుణాల వడ్డీ చెల్లించేదెప్పుడో..?

- త్వరగా చెల్లించాలని కోరుతున్న రైతులు.
- సహకార సంఘాల్లో పంట రుణాలు తీసుకున్న వారి వేదన



కథలాపూర్: రైతులకు పంట రుణాలు మాఫీ చేయడం, కొత్తగా రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం ప్రకటిస్తే అమలు చేయడంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కీలకపాత్ర పోషిస్తున్నాయి. రైతులకు పంటలసాగుకు ఆర్థికంగా ఇబ్బందులుండవద్దని సకాలంలో రుణాలు ఇస్తున్నాయి. గడువులోగా రైతులు పంట రుణాలతోపాటు వడ్డీ చెల్లిస్తుండగా, తిరిగి ప్రభుత్వం 3 శాతం వడ్డీ రైతులకు చెల్లించాల్సి ఉంటుంది. ఈ వడ్డీ తిరిగి చెల్లించడంలో ప్రభుత్వం నెలల తరబడి జాప్యం చేయడంతో రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ జూన్ నెలలో పంటలు సాగు సమయంలో ప్రభుత్వం వడ్డీ చెల్లిస్తే కాస్తా ఆసరాగా ఉంటుందని రైతులు అంటున్నారు.

మూడు సహకార సంఘాల్లో రైతులకు రూ. 19.70 కోట్లు రుణాలు

కథలాపూర్ మండలంలో 19 గ్రామాలుండగా.. సిరికొండ, భూషణరావుపేట, గంభీర్‌పూర్ గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలున్నాయి. సిరికొండ పరిధిలో 2, భూషణరావుపేట పరిధిలో 13, గంభీర్‌పూర్ పరిధిలో 4 గ్రామాలున్నాయి. ఆయా సహకార సంఘాలు రైతులకు ఇచ్చిన రుణాలు, ప్రభుత్వం నుంచి రైతులకు రావాల్సిన వడ్డీ డబ్బుల వివరాలు ఇలా ఉన్నాయి.

రైతులకు రావాల్సిన డబ్బుల వివరాలు

సిరికొండ సింగిల్‌విండో పరిధిలో తక్కళ్లపెల్లి, సిరికొండ గ్రామాలకు చెందిన 580 మంది రైతులకు రూ. 5.41 కోట్లు పంట రుణాలు ఇచ్చారు. రైతులకు వడ్డీ డబ్బులు రూ.12 లక్షలు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది. భూషణరావుపేట సహకార సంఘం పరిధిలో 13 గ్రామాలకు చెందిన 859 మంది రైతులకు రూ. 9.29 కోట్లు పంట రుణాలు ఇచ్చారు. రైతులకు వడ్డీ డబ్బులు రూ. 15 లక్షలు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉంది. గంభీర్‌పూర్ సహకార సంఘం పరిధిలో 4 గ్రామాల్లోని 602 మంది రైతులకు వడ్డీ రూ. 7 లక్షలు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులకు చెల్లించాల్సిన వడ్డీ డబ్బులను త్వరగా మంజూరు చేయాలని మండలంలోని రైతులు కోరుతున్నారు.

వడ్డీ చెల్లించలేదు



సహకార సంఘంలో పంట రుణం తీసుకున్న. ఏడాదికాలంలో రెండు సార్లు రుణాల డబ్బులు చెల్లించి నిబంధనల ప్రకారం వడ్డీ కట్టిన. రైతులకు 3 శాతం వడ్డీ ప్రభుత్వం తిరిగి చెల్లించాల్సి ఉండగా...ఇప్పటికి చెల్లించలేదు. పంటల సాగు సమయంలోనైనా ప్రభుత్వం వడ్డీ డబ్బులు చెల్లిస్తే కొద్దిగా రైతులకు భరోసా ఉంటుండే. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వడ్డీ డబ్బులు రైతులకు ఇవ్వాలి.

– కాల్వ సత్యనారాయణ, రైతు, గంభీర్‌పూర్

ప్రభుత్వం విస్మరిస్తోంది



రైతు సంక్షేమ పథకాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తోంది. ఇప్పటికే పంట రుణమాఫీ పూర్తిస్థాయిలో రైతులకు వర్తింపజేయలేదు. సహకార సంఘాల్లో పంట రుణం తీసుకున్న రైతులకు రుణం డబ్బులు తిరిగి చెల్లించే విషయంలో ఏడాదికాలంగా జాప్యం చేయడం దారుణం. రైతులు వడ్డీ చెల్లించిన రోజే మాఫీ డబ్బులు ఇస్తే బాగుంటుంది. ప్రభుత్వం స్పందించి వడ్డీ డబ్బులు మంజూరు చేయాలి.

– నాగం గంగరాజం, రైతు, చింతకుంట

క్లుప్తంగా

సవరణ బిల్లు రద్దు చేయాలి


మాట్లాడుతున్న హరి అశోక్‌కుమార్

జగిత్యాల: కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ఆమోదించుకున్న పెన్షన్ సవరణ బిల్లును రద్దు చేయాలని పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సయ్య ఆధ్వర్యంలో రాష్ట్రపతికి పంపించినట్లు జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బిల్లును రద్దు చేసేంత వరకు సుదీర్ఘ ఉద్యమాన్ని సాగిస్తామన్నారు. కార్యక్రమంలో హన్మంతరెడ్డి, విజయ్, విశ్వనాథం, ప్రకాశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ టాయిలెట్లు వినియోగించుకోవాలి

కోరుట్లటౌన్: పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్లు వినియోగించుకోవాలని మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అశోక్ అన్నారు. శుక్రవారం పట్టణ శివారు ఎఖీన్‌పూర్ బస్టాండ్ వద్ద పబ్లిక్ టాయిలెట్లు, చుట్టూ పరిసరాలను మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో పరిశుభ్రం చేశారు. కోరుట్లను బహిరంగ మలమూత్ర విసర్జనలేని పట్టణంగా మార్చాలన్నారు. కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులు

జగిత్యాలరూరల్: మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్ డెప్యూటీ తహసీల్దార్ అరుణ్‌కుమార్, ఆర్‌ఐలు భూమయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

మేడిపల్లి: భూ భారతి ఆర్‌వోఆర్ చట్టం -2025 లో భాగంగా శుక్రవారం మేడిపల్లి మండలంలోని తొంబరావుపేటలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.

వంద రోజుల ప్రణాళికపై ర్యాలీ


ధర్మపురిలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

ధర్మపురి: పట్టణంలో బల్దియా ఆధ్వర్యంలో వంద రోజుల ప్రణాళిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక మహాత్మ జ్యోతిబాపూలే బాలుర వసతి గృహాన్ని మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ సందర్శించి విద్యార్థులు వండి పెట్టె భోజన సామగ్రిని పరిశీలించారు. ప్రతి రోజు మెనూ ప్రకారం అందించాలని సూచించారు. అనంతరం వంద రోజుల కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మహేశ్, వార్డు ఆఫీసర్ వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

జగిత్యాల: నరేంద్రమోదీ పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమం గురించి ప్రజలకు వివరించాలని బీజేపీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు తిరుపతి అన్నారు. శుక్రవారం జగిత్యాలలో వికసిత్ భారత్‌పై రచ్చబండ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రాజన్న, ఉపాధ్యక్షుడు రాము, రాజేందర్, ఇట్యాల రాము, లక్ష్మీ, జీవన్, గంగారెడ్డి, నారాయణ, శేఖర్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న జల యోగా విన్యాసాలు



మెట్‌పల్లి: ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణానికి చెందిన యోగా శిక్షకులు రాజా రత్నాకర్ గురువారం స్థానికంగా ఉన్న స్విమ్మింగ్ పూల్‌లో జల యోగా విన్యాసాలు ప్రదర్శించారు. నీటిపై తేలియాడుతూ చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. యోగా సాధనతో మానసికంగా, శారీరకంగా ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు.

ఓపెన్ జిమ్‌లను సద్వినియోగం చేసుకోవాలి

- కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్


ఓపెన్ జిమ్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

మెట్‌పల్లిరూరల్: ఓపెన్ జిమ్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మెట్‌పల్లి మండలం వెల్లుల,వేంపేట గ్రామాల్లో ఓపెన్ జిమ్‌లను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రజలు వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేయించామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కోరుట్ల రూరల్: మండలంలోని నాగులపేట హైస్కూల్‌లో ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం భూమి పూజ చేశారు .ప్రహరీ గోడ నిర్మాణానికి స్థానిక మాజీ సర్పంచ్ కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి రూ.5 లక్షలు విరాళం అందిస్తానని ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాస్కర్‌రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ సింగిరెడ్డి నర్సారెడ్డి, రైతుబంధు మాజీ జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు నాయకులు పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లికి పూజలు

కోరుట్ల: పట్టణంలోని అయిలాపూర్ రోడ్డులో పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక ఉపయోగంలోకి తేవాలి

ధర్మపురి : ధర్మపురి పుణ్యక్షేత్రంలోని గోదావరి తీరంలో లక్షలాది రూ.లతో నిర్మించిన శ్మశాన వాటికను ఉపయోగంలోకి తేవాలని బీజేపీ నాయకులు మున్సిపల్ సిబ్బందికి శుక్రవారం వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో పట్టణశాఖ అధ్యక్షుడు గాజు భాస్కర్, నాయకులు బండారి లక్ష్మణ్, బెజ్జారపు లవన్‌కుమార్, ఠాగూర్, దివిటి శ్రీధర్ తదితరులున్నారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

జగిత్యాలక్రైం: జగిత్యాల రూరల్ మండలం కన్నాపూర్ గ్రామానికి చెందిన మేరుగు సుధాకర్ గౌడ్ శుక్రవారం ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి కిందపడ్డాడు. సుధాకర్ శుక్రవారం సాయంత్రం తాటికల్లు దింపేందుకు తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడ్డాడు. దీంతో తీవ్ర గాయాలపాలైన సుధాకర్‌ను జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు.

అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు

మల్లాపూర్: అర్హులైన పేదలకే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను కేటాయించిందని కిసాన్‌కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి అన్నారు. శుక్రవారం మల్లాపూర్ మండలంలోని సాతారం, చిట్టాపూర్, ముత్యంపేట గ్రామాలలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు ఆయన భూమిపూజ చేసి ముగ్గుపోసి ప్రారంభించారు. కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ నల్ల రాజన్న, సీనియర్ నాయకులు సిరిపురం రవీందర్, మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి, మాజీ ఎంపీటీసీ గుర్రాల శ్రీనివాస్,పాల్గొన్నారు.

వేములకుర్తిలో..

ఇబ్రహీంపట్నం : మండలంలోని వేములకుర్తిలో శుక్రవారం 16 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ ఆఖిల్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సింగిల్ విండో చైర్మన్ అంకతి రాజన్న, గుమ్మల రమేష్, నాయకులు ,లబ్ధిదారులు పాల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం

రాయికల్: మండలంలోని ఒడ్డెలింగాపూర్, మంక్యానాయక్ తండాలో శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రాల్లో అమ్మ మాట అంగన్‌వాడీ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ రమాదేవి పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం ఆత్మకూర్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా రేకుర్తి కంటి ఆస్పత్రి వైద్యులు పరీక్షించి, 50 మందికి కంటి ఆపరేషన్ అవసరం ఉన్నట్లు వైద్యులు గుర్తించారు.ఆపరేషన్ అవసరం ఉన్నవారిని క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా బస్సును ఏర్పాటు చేసి రేకుర్తికి తీసుకెళ్లనున్నట్లు క్లబ్ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షుడు శ్రీనివాస్,సభ్యులు రాకేశ్,వేణుగోపాల్,శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా శ్రీనివాసరావు



మెట్‌పల్లి: పట్టణంలోని మనోహర్ గార్డెన్‌లో గురువారం రాత్రి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా వెల్ముల శ్రీనివాస్‌రావు, కార్యదర్శిగా సురకంటి జైపాల్‌రెడ్డి, కోశాధికారిగా వేములవాడ చంద్రశేఖర్‌తో లయన్స్ సెకండ్ డిస్ట్రిక్ గవర్నర్ గుంటుక చంద్రప్రకాశ్, పీడీసీ శివప్రసాద్ ప్రమాణం చేయించారు. ముఖ్య అతిథిగా హాజరైన జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ పేదల కోసం లయన్స్ క్లబ్ సొంత భవనానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించడానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో గుంటుక సురేశ్, శ్రీనివాస్, గుండా రాకేశ్,వేణుగోపాల్, పోలీస్ శ్రీనివాస్ తదితరులున్నారు.

క్షయవ్యాధి నివారణపై అవగాహన

ఇబ్రహీంపట్నం: మండలంలోని వర్షకొండ పల్లె దవఖానలో శుక్రవారం క్షయవ్యాధి నివారణపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. క్షయవ్యాధి లక్షణాలను వివరించారు. కార్యక్రమంలో సీఎచ్‌వో విజయభాస్కర్, సుల్తానా, ఎమ్‌ఎల్‌హెచ్‌పీ మాదవి, ఎచ్‌ఈవో కృపాకర్, ఏఎన్‌ఎం భావని, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

శిశుమందిర్ పాఠశాలకు టీవీ వితరణ

కోరుట్ల: పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలకు లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గా ఆధ్వర్యంలో శుక్రవారం టీవీ బహూకరించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవదుర్గా అధ్యక్షురాలు పోతని శ్రీలతఅనంతుల శివప్రసాద్, గుంటుక చంద్ర ప్రకాష్, క్లబ్ కార్యవర్గం పాల్గొన్నారు.

వేములకుర్తి గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక

ఇబ్రహీంపట్నం: మండలంలోని వేములకుర్తి గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా గుమ్మల గంగన్నను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా దుంపెట మహేశ్, కోశాధికారిగా పుప్పాల అశోక్‌తో కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

ఆర్టీసీ ఉద్యోగులకు సన్మానం

మెట్‌పల్లి: విధుల్లో ప్రతిభ కనబర్చిన ఆర్టీసీ ఉద్యోగులకు శుక్రవారం డిపోలో జరిగిన కార్యక్రమంలో మేనేజర్ దేవరాజ్ ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. అనంతరం ఆర్టీసీ బస్‌స్టేషన్‌లో కర్టసీ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రయాణికులకు గమ్యం యాప్‌ను డౌన్‌లోడ్ చేశారు. అలాగే స్వీట్లు, కీచైన్‌లు, పువ్వులు అందించారు. డీఎం, సిబ్బంది పాల్గొన్నారు.

అదుపుతప్పిన కారు..

జగిత్యాలక్రైం: జిల్లా కేంద్రంలోని బైపాస్‌రోడ్‌లో ఓ యువకుడు డ్రైవింగ్ చేస్తూ కారు అదుపు తప్పడంతో వేగంగా వెళ్లి డివైడర్ ఎక్కి చెట్టును ఢీకొని ఆగిపోయింది. నిత్యం అత్యధిక రద్దీ ఉండే ఆ రోడ్డులో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. మద్యం మత్తులోనే నడిపినట్లు తెలిసింది.

▸ **వ్యవసాయ అనుబంధ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి**

సారంగాపూర్: వ్యవసాయ అనుబంధ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎంపీడీవో చౌడారపు గంగాధర్, జిల్లా కోఆర్డినేటర్ ఈసీ నవీన్‌లు పేర్కొన్నారు. శుక్రవారం సారంగాపూర్ మండలపరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ మేట్లు, ఫీల్డ్‌అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులకు ఉపాధిహామీ పనులపై శిక్షణ ఇచ్చారు. వీటిపై పనులకు తీర్మానాలు తీసుకుని పనులు చేపట్టాలని సూచించారు. సమావేశంలో ఎంపీవో సలీం, టీజీఎస్ ఏపీవో శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

▸ **పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్ అందచేత**

ఇబ్రహీంపట్నం: మండలంలోని వేములకుర్తిలోని ఎస్సీ కాలనీలోని ప్రాథమిక పాఠశాలకు బర్మ నాగేశ్ స్మారకార్థం స్నేహితులు, ఫ్రెండ్స్ యూత్ సభ్యులు రూ.18 వేల విలువ గల వాటర్ ప్యూరిఫైర్ అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శంకర్, పంచాయతీకార్యదర్శి శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ అఖిల్, నాయకులు, పాల్గొన్నారు.

▸ **మధ్యాహ్న భోజన సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు**

ధర్మపురి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు వంటలు చేసే కార్మికులకు శుక్రవారం ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో మండల ఆర్‌బిఎస్‌కె ధర్మపురి మెడికల్ అధికారులు వెంకటేష్, ఉమామహేశరిల ఆధ్వర్యంలో వివిధ రకాలైన పరీక్షలను నిర్వహించి మందులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ రోగ నిర్ధారణ చేయించుకున్న వారు ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చని అన్నారు. మొదటి రోజు శుక్రవారం 40 మందికి పరీక్షలు నిర్వహించామని, మిగిలిన వారికి సోమవారం నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సీఆర్‌పీలు సత్యనారాయణ, రాజుకుమార్, శ్రీనివాస్ తదితరులున్నారు.

పోచమ్మతల్లి.. పాడిపంటలు సమృద్ధిగా ఇవ్వమ్మా


ప్రత్యేక పూజలు చేస్తున్న మహిళలు, గ్రామస్తులు

మల్లాపూర్: మండల కేంద్రంలో శుక్రవారం కుల సంఘాల ఆధ్వర్యంలో ఊరేగింపుగా తరలివెళ్లి పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోతురాజుల విన్యాసాలు గ్రామస్తులను అలరించాయి. కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ సంగ గంగరాజం, వైస్ చైర్మన్ ఇల్లెందుల తుక్కారాం, ఏఎంసీ మాజీ వైస్‌చైర్మన్ ముద్దం శరత్‌గౌడ్, నాయకులు, కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

అల్లుకున్న నిర్లక్ష్యం..!



మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం మేడిపల్లిలోని ఓ కాలనీలో ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ పిచ్చిమొక్కలు తీగలు దట్టంగా అలుముకున్నాయి. రహదారి పక్కనే ఉన్న ఈ ట్రాన్స్‌ఫార్మర్ పిచ్చిమొక్కలను వెంటనే తొలగించాలని స్థానికులు కోరారు. వర్షాకాలం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడే అవకాశం ఉందని సమస్య త్వరగా పరిష్కరించాలని కోరారు. దీనిపై అధికారుల దృష్టికి ఈ విషయం తీసుకుపోయిన ఎలాంటి స్పందన లేదని పేర్కొన్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
ప్రశాంత్, విద్యుత్ ఏఈ, మేడిపల్లి, సెల్ నంబర్: 7901092687

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.


మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

రోడ్లు, మురికికాల్వల నిర్మాణం చేపట్టాలి


డ్రైనేజీని పరిశీలిస్తున్న దావ వసంత

రాయికల్: బల్దియాలో అసంపూర్తిగా ఉన్న సీసీరోడ్లు, మురికికాలువల నిర్మాణం చేపట్టాలని జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత డిమాండ్ చేశారు. శుక్రవారం రాయికల్ పట్టణంలోని పలు వార్డులను సందర్శించి మాట్లాడారు. రాయికల్ మున్సిపాలిటీగా ఏర్పాటైనప్పుడు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రూ.25 కోట్లు మంజూరు చేశారని, ఆ నిధులతో చేపట్టిన పనులే పూర్తి కాలేదని, ఇంకా రూ.2.50 కోట్లు మిగిలి ఉన్నాయని, ఈ నిధులతో అసంపూర్తిగా ఉన్న రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం చేపట్టాలని కోరారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో డ్రెయినేజీ సరిగా లేకపోవడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. ఆమె వెంట పట్టణ అధ్యక్షుడు ఎలిగేటి అనిల్‌కుమార్, కో–ఆర్డినేటర్ తురగ శ్రీధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బర్కం మల్లేశ్, మాజీ ఏఎంసీ చైర్‌పర్సన్ ఉదయశ్రీ, నాయకులు మహేశ్‌గౌడ్, తిరుపతి, ప్రసాద్, రాంచంద్ర, వినోద్, మహేశ్ పాల్గొన్నారు.

గుండు సూదిపై యోగా సాధకురాలి చిత్రం



జగిత్యాలటౌన్: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు గుర్రం దయాకర్ గుండు పిన్ను మొనపై యోగాసనాలు వేస్తున్న యువతి చిత్రాన్ని రూపొందించి ఔరా అనిపించాడు. ప్రతి ఒక్కరూ యోగా చేసి ఆరోగ్యంగా ఉండాలనే తలంపుతో యోగాపై అవగాహన కల్పించేందుకు ఈ చిత్రాన్ని రూపొందించినట్లు దయాకర్ తెలిపారు.


ఘనంగా మహాలక్ష్మీ బోనాలు

జగిత్యాలరూరల్: జగిత్యాల అర్బన్ మండలం తిప్పన్నపేట, రూరల్ మండలం ధరూర్ గ్రామాల్లో శుక్రవారం మహాలక్ష్మీ బోనాలు ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున నెత్తిన బోనాలు ఎత్తుకుని డప్పుల చప్పుళ్లతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.కార్యక్రమాల్లో మాజీ ఏఎంసీ చైర్మన్ దామోదర్‌రావు, సింగిల్ విండో వైస్ చైర్మన్ శీలం సురేందర్, మాజీ సర్పంచులు మల్లేశం, ప్రభాకర్, నాయకులు పాల్గొన్నారు.


మడేలేశ్వరస్వామి బోనాలు

మేడిపల్లి: భీమారం మండలంలోని కమ్మరిపేటలో రజక సంఘం ఆధ్వర్యంలో మడేలేశ్వరస్వామికి బోనాలు సమర్పించారు. డప్పు చప్పులతో డీజే మోతలతో చిన్నారులు, మహిళల నాట్యాలు బోనాలతో ఊరేగింపు అనంతరం మడేలేశ్వరస్వామి గుడికి జాతరగా వెళ్లి నైవేద్యం సమర్పించారు. ప్రతీ ఏడాది తొలకరి పలకరించిన మొదటివారంలో బోనాలు తీయడం ఆనవాయితీ వస్తుందని రజక సంఘం పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో మండల ప్రముఖులు పాల్గొన్నారు.